తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము
Telugu Literary And Cultural Association

# రామాహరి

*Mohan Vallabhajosyula*

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

**వరస అనుకరుణ: "అప్పు చేసి పప్పు కూడు" లో "కాశీకి పోయేను రామా హరి"**

చదువులే చదివేను రామాహరి, జ్ఞానమే పొందేను రామాహరి
విజ్ఞానమే పొందేను రామాహరి
ఏమి చదువులోయమ్మ రామాహరి, విషయజ్ఞానమేనండి రామాహరి
అసలు జ్ఞానమె శూన్యమ్ము రామాహరి

పనులెన్నొ చేసేను రామాహరి, పైపదవులే పొందేను రామాహరి
చాలసొమ్ము సంపాదించేను రామాహరి
చెప్పుకొనేందుకేనండి రామాహరి, సొంత ఇల్లైన లేదండి రామాహరి
బోల్డు అప్పులే మిగిలేయి రామాహరి

పెళ్లంటూ జరిగింది రామాహరి, పెళ్ళివేడుకలు ఘనమండి రామాహరి
చూడ గొప్పవేడుకేనండి రామాహరి
పెళ్ళైతె నేమండి రామాహరి, పెళ్ళమంటె యెవరో రామాహరి
ఆలి మనసెప్పు డెరిగేను రామాహరి

సంసారం సాకేను రామా హరి, సంతాన ముందండి రామాహరి
చదువు సంధ్యలు నేర్చారు రామాహరి
సంతాన మంటేను రామా హరి, ఏమనుకున్నారో రామా హరి
వాత్సల్య మేదండి రామా హరి
వారెవరికన్న మిన్నండి రామా హరి

వేదాంతం నేర్వాలి రామా హరి, వాంఛల్ని వదలాలి రామా హరి
మనసునే గెల్వాలి రామా హరి

ఆమాట నిజమండి రామా హరి, ముందు వేదనే వదలాలి రామాహరి

మరి మౌనంగ నుండాలి రామా హరి...

Post your comments on this article